# బండారి లక్ష్మారెడ్డికే మా మద్దతు

- ఏకగ్రీవ తీర్మానం చేసిన 25 కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు..
- కాలనీల సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరిస్తాం : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



చిలుకానగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, అక్టోబర్ 31 : ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను తాను ఎమ్మెల్యేగా గెలువగానే చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత రెండున్నర సంవత్సరాల్లో రూ.65 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఇటీవలే మంత్రి కేటీఆర్ చొరవతో సర్వేనంబర్ 44లోని కల్యాణపురి ఇంటి పర్మిషన్ల విషయంలో ఓపెన్ జోన్‌నుంచి రెసిడెన్షియల్ జోన్ చేయించామన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల సంఘాలవారు బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అజ్మత్‌నగర్ కాలనీ ప్రజలందరూ ముందుకు వచ్చి బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, 25 కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, వేణుగోపాల్, ధర్మపురి, సాయిరాఘ వేంద్ర, జయరాఘవేంద్ర, దుర్గా రాఘవేంద్ర, కల్యాణపురి, నార్త్ కల్యాణపురి, ఈస్ట్ కల్యాణపురి, బాలాజీ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ, బ్యాంక్ కాలనీ, జాహెద్‌నగర్, అంబేద్కర్ నగర్, ఇందిరానగర్, సీతారాం కాలనీ, టీచర్స్‌కాలనీ, హైకోర్టు కాలనీ, శ్రీనగర్ కాలనీ, లక్ష్మీనారాయణకాలనీ, ప్రశాంత్‌నగర్, న్యూప్రశాంత్‌నగర్, సౌత్ ప్రశాంత్‌నగర్, తదితర కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## బండారికి పలు సంఘాల మద్దతు..

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి కృష్ణమూర్తి, టీఎం ఆర్పీఎస్ ఇటిక రాజు, ప్రజాసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ ప్రకటన చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్‌డీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకరాజు, మల్లేశ్, మధు,జిల్లా అధ్యక్షురాలు ఎస్. అనిత, జె.రామయ్య, మంగ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

## సీనియర్ సిటిజన్స్ సభ్యులకు అండగా ఉంటా.. : బీఎల్ఆర్

చర్లపల్లి, అక్టోబర్ 31 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అత్యధిక మెజారిటీతో పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్స్ సభ్యులకు అండగా ఉంటానని, నియోజకవర్గ పరిధిలో వంద పడకల వైద్యశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్లారెడ్డి, కార్యదర్శి చారి, సభ్యులు సీఎస్‌రావు, అమ్మెనశాస్త్రీలతో పాటు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




కమలానగర్‌లోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులతో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు పావనీమణిపాల్‌రెడ్డి, రామారావు

## బండారిని భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపిస్తాం ..

మల్లాపూర్, అక్టోబర్ 31 : టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీలో ఉప్పల్ నియోజకవర్గం టూ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై అసోసియేషన్ సభ్యులు లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన లక్ష్మారెడ్డి సమస్యలకు తగిన పరిష్కారం చేస్తానని వారికి హామీనిచ్చారు. అనంతరం వారు బండారికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు జి.శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అజయ్య, బీఆర్ఎస్ నాయకులు జంపాల్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బండారి లక్ష్మారెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

## సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతూ ఆయనను సన్మానిస్తున్న కాప్రా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజమానులు

చర్లపల్లి, ఆక్టోబర్ 31 : సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్‌లో కాప్రా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజ మానుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి.. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు సౌకర్యాలు కల్పించడంతో పాటు వారికి కావల్సిన వనరులను సీఎం కేసీఆర్ సమకూర్చారని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. అనంతరం కాప్రా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజమానులు మాట్లాడుతూ ..వచ్చే ఎన్నికలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సో మశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్యతో పాటు కాప్రా చిన్న తరహా, సూక్ష్మ పరిశ్రమల యజమానులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక..



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, తదితరులు

మల్లాపూర్, అక్టోబర్ 31 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వందలాది మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కాలనీ నుంచి 100 మంది యువకులు కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో సాయికుమార్ జావెద్ నాయకత్వంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కైలాసగిరి నుంచి 20 మంది టీడీపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, వంజరి ప్రవీణ్, మధు, రంగు ప్రసాద్‌గౌడ్, వాసుచారి, సావిద్, రిజ్వాన్, సందీప్, సంపత్, సంతు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

చర్లపల్లి, అక్టోబర్ 31 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. డివిజన్ పరిధిలోని విద్యమారుతీనగర్, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో చేపట్టిన బీఆర్ఎస్ ప్రచారానికి మంచి ఆదరణ లభిస్తుందని, పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రచారంను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, సారా అనిల్, కనకరాజుగౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, కడియాల యాదగిరి, కడియాల బాబు, సానెం రాజుగౌడ్, మురళి, కొమ్ము సురేశ్, నజీర్, వెంకట్‌రెడ్డి, పాండు, కొమ్ము రమేశ్, ధనుం జయ్యగౌడ్, పుష్పలత, సయ్యద్ అలీ, రాఘవరెడ్డి, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, రాధాకృష్ణలతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణులు

రామంతాపూర్, అక్టోబర్ 31 : ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం, హబ్సిగూడ, రామంతాపూర్, చిలుకానగర్, తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలో నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలను పంచుతూ.. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నాచారంలో ఏపీ ఫుడ్స్ గుడిసెలలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏఎస్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

చర్లపల్లి, అక్టోబర్ 31 : కేంద్ర సంస్థ ఈసీఐఎల్‌ను నెలకొల్పిన శాస్త్రవేత డాక్టర్ ఏఎస్ రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ ఏఎస్‌రావు వర్ధంతి సందర్భంగా ఏఎస్‌రావునగర్‌లో ఆయన విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కొత్త రామారావులతో కలిసి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ శాస్త్రవేత డాక్టర్ ఏఎస్‌రావు అని, ఆసియాలోనే మొట్టమొదట న్యూక్లియర్ రియాక్టర్‌ను దేశంలో ఆయన నెలకొల్పేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.